# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 13 ఏప్రిల్ 2024 పేజీలు 8

గుంటూరు పల్నాడు


ఆ ముగ్గురూ కలసి

# మోసాల బుర్రకథలు చెబుతున్నారు




- కూటమినీ ఘాటుగా విమర్శించిన సీఎం జగన్
- చంద్రబాబుకు ఓటేస్తే మంచిని రద్దు చేసినట్లే
- గుంటూరు సిద్ధం బస్సు యాత్ర సభలో జన ప్రభంజనం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మీ బిడ్డకు ఒటు వేయటమేంటే 58 నెలలుగా కనిపించిన మంచి కొనసాగించేందుకే.. చంద్రబాబుకు ఓటు వేయటమేంటే మంచిని రద్దు చేసేందుకేలిఅంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూటమిలోని పార్టీలను విమర్శించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తింది.. మనందరి ప్రభుత్వానికి తరుపున మంచిని కాపాడుకునేందుకు ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి నిండు మనసుతో మీ బిడ్డ రెండు చేతులు జోడించి ఓటు అడుగుతున్నారు– పౌర సేవలను, పిల్లల చదువులను, రైతుకు అందుతున్న రైతు భరోసాని, అక్కచెల్లమ్మల సాధికారతను, భద్రతను, అవ్వతాతలను దివ్యంగాల సంక్షేమానికి మద్దతు పలకటానికి మీరంతా సిద్ధమేనా!

– గతంలో ఎప్పుడు జరగనట్టుగా ఏకంగా రూ. 2.70 లక్షల కోట్ల లంచం, వివక్ష లేకుండా నేరుగా 130 సార్లు బటన్ నొక్కి అందించిన మీ జగన్ కు మద్దతు రెండు బటన్లు ఫ్యాన్ మీద నొక్కటానికి, మరో 100మందితో చెప్పి నొక్కించటానికి మీరంతా సిద్ధమేనా

– ఈసారి జరగుబోతున్న ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధం.. ఈ యుద్ధం ప్రజలకు, చంద్రబాబు మోసాలకు జరుగుతున్న యుద్ధం.. ఈ యుద్ధం పింఛన్లు మిగతా 2వ పేజీలో









# చంద్రబాబు నివాసంలో ఎన్డీయే సమావేశం

- కీలక అంశాలపై చర్చ
- ఉమ్మడి మేనిఫెస్టో, ఎన్నికల ప్రచారంపై చర్చ
- మార్పు కోరుకునే స్థానాలపై సమాలోచన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం అధినేత చంద్రబాబు నివాసంలో ఎన్డీయే కూటమి నేతల సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. చంద్రబాబుతో జనసేనాని పవన్ కల్యాణ్, రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్, మాజీ మంత్రి సిద్దార్థనాథ్ సింగ్‌లు సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. ఉమ్మడి మేనిఫెస్టో, తదుపరి ఎన్నికల ప్రచార శైలి, భవిష్యత్తు కార్యాచరణ, క్షేత్రస్థాయి పరిస్థితులపై చర్చించినట్టు సమాచారం. పరస్పర మార్పు కోరుకుంటోన్న వివిధ స్థానాలపైనా కూటమి నేతల మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ప్రధాని మోదీ పాల్గొనే బహిరంగ సభల నిర్వహణపైనా నేతలు చర్చించారు. ఫోన్ ట్యాపింగ్, కొందరు ఉన్నతాధికారుల ఏకపక్ష వైఖరి, తదితర అంశాలపై నేతల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. బూత్, అసెంబ్లీ, పార్లమెంట్ మిగతా 2వ పేజీలో




# ఆ ముగ్గురు కలిసి మోసాల బుర్ర కథలు చెబుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

అందించిన ప్రభుత్వానికి, వాటిని ఆపించిన వారికి యుద్ధం.. ఈ అబద్ధాల బాబుకు ఇద్దరు వంతలు, ఒకరు దత్తపుత్రుడు, ఇంకొకరు ఆయన వదిన.. ఈ ముగ్గరు కలిసి అబద్దాలను బుర్ర కథలుగా చెప్పటం రోడ్ల మీద కనిపిస్తుంది.. ఈ సిద్ధం సభలో మీ అందరి ముందు ఒకటి చెప్పదల్చుకున్న, ఈ 58 నెలల కాలంలో మీ బిడ్డ చేసిన మంచి చెబుతున్నాడు.. గతంలో జరగని విధంగా మార్పులు మీ బిడ్డ తీసుకువచ్చాడని ప్రతి సిద్ధం సభల్లో చెబుతున్నాను.. నేడు ఒక విషయం అడుగుతున్న%ౄ% మీ బిడ్డకు ఒటు వేయటం అంటే ఈ 58 నెలలు జరిగిన మంచి కొనసాగించేందుకు లెక్క.. అదే చంద్రబాబుకు ఒటు వేస్తే ఈ మంచి వద్దు అని ఒటు వేసినట్టు

– మీ బిడ్డ మేనిఫెస్టోని బైబిల్ గా, భగవద్గీతగా, ఖురాన్ గా భావించి 99శాతం పూర్తి చేసి మీ బిడ్డ ఆశీస్సులు అడుగుతున్నాడు.. అదే కూటమి చేసేది గమనించండి.. ఇదే కూటమి 2014లో ముఖ్యమైన ఆంశాలు అని మోది, దత్తపుత్రుడు, చంద్రబాబు సంతకాలతో ప్రతి ఇంటికి హామిలను పంపించాడు.. ఒకటి రైతుల రుణమాఫీ పై సంతకం చేస్తా అన్నాడు, చేశాడా? రెండవది పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తామని చెప్పాడు, చేశాడా? ఆడుబిడ్డ పుట్టిన వెంటనే రూ. 25వేల బ్యాంకులో డిపాజిట్ చేస్తాని అన్నాడు, చేశాడా? నిరుద్యోగ భృత్తి ఇస్తానని అన్నాడు.. చేశాడా? సింగపూర్ కి మించి చేస్తా అన్నాడు.. చేశాడా? ప్రత్యేక హెూదా ఇచ్చారా? ఏ ఒక్క హామీ నేరవేర్చకపోయారు? సూపర్ సీక్స్ అంటూ మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారు. కొత్తకొత్త మోసాలతో వీరి ముగ్గురు వస్తున్నారు?

– పేదల భవిష్యతును కాపాడే ఈ యుద్ధంలో మీరంతా సిద్ధమేనా.. ఇంటి ఇంటికి వెళ్లి నిజాలు చెప్పి స్టార్ క్యాంపెయినర్లను తీసుకు వచ్చి.. మంచి జరగాలంటే మీ బిడ్డకు ఒటు పాడాలని చెప్పేందుకు సిద్ధమేనా.. ఇది విశ్వసనీయతకు, మోసానికి జరుగుతున్న యుద్ధం.. వాలంటీర్లు ఇంటికి రావాలన్న, లంచాలు– వివక్ష లేని ప్రభుత్వాం రావాలన్న, మన పిల్లలకు మంచి చదువులు బాగు పడాలన్న, మన హాస్పిటల్స్, వ్యవసాయం మేరుగు పడాలన్న, ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు మీద రెండు ఒట్లు వేయాలి.. 175175 ఎమ్మెల్యే స్థానాలు, 2525 ఏంపీ స్థానాలు తగ్గేందుకు వీలులేదు.. దీనికి మీరు సిద్ధమేనా..

– ఈరోజు జరుగుతున్న మోసాలను ప్రతి ఒక్కరు గమనించాలి.. ప్రతి ఇంట్లో దీని పై చర్చ జరగాలి.. ప్రతి కుటుంలో ఆలోచించాలి, కారణం రానున్న ఐదేళ్ల మన జీవితం ఆ పాలకుడి మీద ఆధారపడి ఉంటుంది. మన బ్రతుకులు అంధాకరమవుతాయి, పిల్లల జీవితాలు చిన్నాభిన్నమవుతాయి, రైతులు మోసపోయి ఆత్మహత్యాలు జరుగుతాయి, అక్కచెల్లెమ్మల బ్రతుకులు ఆతలాకుతలమవుతాయి, అవ్వాతాతల సంక్షేమం అడుగంటిపోతుందని ప్రతి ఇంట్లో చర్చ జరగాలి.

## చంద్రబాబు నివాసంలో ఎన్డీయే సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో సమావేశాలు నిర్వహించాలని ఎన్డీయే నేతలు నిర్ణయించారు. ప్రచార వ్యూహం, ఎన్నికల నిర్వహణ పరిశీలనకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఓట్ల బదిలీపై క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గోదావరి జిల్లాల్లో కూటమి సభల విజయంపై నేతలు సంతృప్తి వ్యక్తంచేశారు. సాధ్యమైనన్ని ఎక్కువ చోట్ల ఉమ్మడి సభలు నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఈసీకి ఫిర్యాదు చేయాలని నేతలు సూచించారు. కూటమి తరపున మోదీ, అమిత్ షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, 25 లోక్‌సభ, 160కి పైగా అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయాలని నిర్ణయానికి వచ్చారు.

## టీడీపీ అభ్యర్థులపై ఈఆర్వోకు ఫిర్యాదు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




తెలుగుదేశం పార్టీకి చెందిన గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గల్లా మాధవిలపై గుంటూరు వెస్ట్ ఈఆర్వోకు ఫిర్యాదు అందింది. స్తంభాలగరువుకు చెందిన చల్లా శేషిరెడ్డి ఈ నెల 10వ తేదీన ఈఆర్వోకు ఇచ్చిన ఫిర్యాదులో వివరాలిలా ఉన్నాయి. గత నెల 22వ తేదీన గుంటూరు అమరావతి రోడ్డులో వేలాంగణి నగర్‌లో ఉన్న జేసు హృదయ దేవాలయంలో క్రీస్తు విశ్వాసులు ప్రార్థనలు చేసుకుంటుండగా టీడీపీ అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి పార్టీ జెండాలు, కండువాలు ధరించి, పార్టీ నినాదాలిస్తూ, తమ అనుచరులతో లోనికి ప్రవేశించారు. కొందరు క్రీస్తు విశ్వాసులు అభ్యంతరం చెబుతున్నప్పటికీ వినకుండా తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు ఇది విరుద్ధం కాబట్టి, ఈ విషయమై విచారణ జరిపి టీడీపీ అభ్యర్థులపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆయన ఆ ఫిర్యాదులో కోరారు.

# టీడీపీలోకి జడ్పీ ఛైర్మన్ దంపతులు

- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన కత్తెర హెన్రీ క్రిస్టినా దంపతులు
- వైకాపాలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు
- పార్టీని ఎందుకు వీడారు...
- విస్మయం వ్యక్తం చేస్తున్న వైకాపా శ్రేణులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా , ఆమె భర్త కత్తెర సురేష్ కుమార్ శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సమక్షంలో తెదేపాలో చేరారు. దీంతో జిల్లాలో వైకాపాకు భారీ షాక్ తగిలింది. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం లోని కొల్లూరులో శుక్రవారం చంద్రబాబు నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఈ ఇద్దరు తెదేపాలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రస్తుతం గుంటూరు జడ్పీ చైర్మన్ గా కత్తెర హెన్రీ క్రిస్టినా ఉండగా, తాడికొండ నియోజకవర్గం వైకాపా ఇన్చార్జిగా సురేష్ గతంలో పని చేశారు. నియోజకవర్గాలకు సమన్వయకర్తల నియామకంలో తాడికొండ ఇన్చార్జిగా కొనసాగుతున్న కత్తెర సురేష్ కుమార్ ను తొలగించి ఆయన స్థానంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకతోటి సుచరితను నియమించారు. అప్పటినుంచి సురేష్ కుమార్ వైకాపా పార్టీలు క్రియాశీలకంగా వ్యవహరించకుండా పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఒక దశలో తాడికొండ నుంచి సురేష్ కుమార్ ని తప్పించి ప్రకాశం జిల్లా కొండపి నియోజక వర్గం. వైకాపా సమన్వయకర్తగా నియమిస్తారు ప్రచారం కూడా సాగింది. అయితే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పలు సర్వేల అనంతరం సురేష్ కుమార్ ను పక్కన పెట్టినట్లు తెలిసింది. వాస్తవ అంశాలను పరిగణలోకి తీసుకుంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సురేష్ కుమార్ దంపతులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంచి ప్రాధాన్యత ఇచ్చినట్లే భావించాలి. ఎందుకంటే 2014 అసెంబ్లీ ఎన్నికల్లో క్రిస్టినా కు జగన్ తాడికొండ అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. అప్పటి ఎన్నికల్లో ఆమె ఓటమిపాలయ్యారు. అనంతరం 2019. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమెకు ఇచ్చిన హామీ మేరకు ఎవరు ఊహించని విధంగా గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అభ్యర్థిగా ఆమె పేరు ప్రకటించారు. అంతేకాకుండా కొల్లిపర జడ్పిటిసిగా ఆమెను వైకాపా శ్రేణులు గెలిపించాయి. అప్పట్లో కొంతమంది ఆమె వ్యతిరేకించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ చొరవ తీసుకొని ఆమెను జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎంపిక చేశారు. ఇలా పార్టీలో పలు పదవులు నిర్వహించిన కత్తెర దంపతులు ఇప్పుడు వైకాపాను వేయటం ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా లోనే వారికి ఎంతో ప్రాధాన్యత కల్పించామని పార్టీ నేతలు చెబుతున్నారు.

# విజయమే లక్ష్యంగా పోరాడుదాం

- తూర్పు నియోజకవర్గ టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలతో పెమ్మసాని
- జనసేన కార్యకర్తల బాధ్యత నాది

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



విజయమే లక్ష్యంగా పోరాడుదామని, ఏ ఒక్క ఓటును కూడా చేజారనివ్వొద్దని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం క్లస్టర్ ఇన్చార్జిలతో ఆయన స్థానిక టిడిపి పార్లమెంటరీ కార్యాలయంలో శుక్రవారం సమావేశ మయ్యారు. స్థానిక సమస్యలతో పాటు ఓటర్లకు ఎన్నికలపై అవగాహన కల్పించే విధివిధానాలపై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్లస్టర్ ప్రాంతాలలో స్థానికులు, నాయకుల మధ్య సత్సంబంధాలు ఏర్పడేలా బాధ్యతగా వ్యవహరిం చాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అనంతరం నియోజక వర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జ్, డివిజన్ ఇన్చార్జిలు ఏకతాటిపై నడిచి కూటమి అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఏమేమి చేయగలమనే అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టావర్తి చిట్టిబాబు, నగర టిడిపి అధ్యక్షుడు డేగల ప్రభాకర్, టిడిపి నాయకులు కనపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**జనసేన కార్యకర్తల బాధ్యత మాది తూర్పు నియోజకవర్గ జనసేన డివిజన్ ప్రెసిడెంట్ల సమావేశంలో పెమ్మసాని**

'కూటమి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పడిన ఈ కూటమికి అందరూ సహకరించాలి. కష్టపడి పనిచేసిన జనసైనికుల బాధ్యత నాది.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని టిడిపి పార్లమెంటరీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ జనసేన డివిజన్ ప్రెసిడెంట్ ల సమావేశం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమంలో పెమ్మసాని మాట్లాడుతూ కార్యకర్తల్లో కష్టపడి పనిచేసిన వారెవరు? చేయని వారు ఎవరో తెలుసుకోవడం కష్టమేమీ కాదని, విజయానికి అనుకూలంగా పనిచేసిన వారి బాధ్యత తాను చూసుకుంటానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి పార్టీలకు కలిపి నియోజక వర్గంలో ఉమ్మడి కార్యాలయం ఏర్పాటు చేస్తామని, ఎవరెవరు ఏ యే బాధ్యతలను నిర్వహించాలన్న విషయంపై సమన్వయం చేసుకుం దామని తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ పై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, ప్రతి బూత్ నుంచి కనీసం ఐదు ఓట్లు ఎన్ రోల్ చేయాలని ఈ సందర్భంగా చెప్పారు. గుంటూరు తూర్పు జనసేన పార్టీ సమన్వయకర్త నేరెళ్ల సురేష్ కుమార్, తదితర డివిజన్ ప్రెసిడెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిసిల బంధువు చంద్రబాబు : పెమ్మసాని చంద్రశేఖర్, గళ్ళా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో బిసిలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం పశ్చిమ నియోజకవర్గం నల్లచెరువు మెయిన్ రోడ్డులో జయహెూ బిసి కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భముగా పెమ్మసాని చంద్రశేఖర్, గళ్ళా మాధవి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలు ఇబ్బందులకు గురవుతుందటే వారికి అండగా నిలవటం కోసం నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్డీయే కూటమితో ప్రజల ముందుకు వచ్చారన్నారు. బిసిలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి రాజ్యాధికారం ఇచ్చిన వ్యక్తులు ఎన్టీఆర్, చంద్రబాబు అని కొనియాడారు. జగన్రెడ్డి పాలనలో బిసిలు నలిగిపోయారని మాచెర్ల చంద్రయ్య మొదలు కొని, రేపల్లెలో పసివాడు అమర్నాద్ గౌడ్ వరకు జరిగిన దారుణాలు మరిచిపోలేదన్నారు. బిసిలకు ఓడిపోయే టిక్కెట్లు ఇచ్చి బిసిలను మోసం చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అని తెలిపారు. అధికారంలోకి వస్తే 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. బీసీలపై జగన్ తప్పుడు కేసులు పెట్టారని, బీసీలకు రక్షణాత్మక ప్రత్యేక చట్టం చంద్రబాబు తెస్తారన్నారు. పెళ్లి కానుక కింద ఇచ్చే సాయాన్ని రూ.లక్షకు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో డేగల ప్రభాకర్ , నిమ్మల శేషయ్య, తాళ్ల వెంకటేష్, లాల్ వజీర్,అడకా శ్రీను, రాళ్లబండి రామరాజు, ఉప్పథల సాంబ, తన్నీరు కృష్ణ,రబ్బానీ, ఆళ్ల హరి, పేరయ్య, రహీం, తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో "విజ్ఞాన్" విజయభేరి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ జే.మోహనరావు, వై. వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విద్యా శాఖ విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన రెండో సంవత్సరం విద్యార్థులు కే.లీలావతి (989), జీ.వైశాలి (988), ఎం.స్నేహ (987), ఎస్కే.మీరావలి(987), కే.వంశీ క్రిష్ణ (987), టీ.సంజయ్ తేజ (986), సీహెచ్. మనస్వి (986), టీ.సంజయ్ తేజ (986), చైతన్య చంద్రశేఖర్ (985), జీ.శశిధర్ (985), జీ.హారిక (985), వీవీ.మేఘన(985), టీ.చైతన్య చంద్రశేఖర్(985), జీ.శశిధర్ (985), ఆర్. రాఘ మానస (984), ఎస్.సౌమ్యశ్రీ (984), ఆర్.శివప్రియ (983), ఎస్వీ గాయత్రి (983), డీ.చంద్రిక (983), బీ.శ్రీ అనూహ్య (983), కే.మేధ గాయత్రి (982), డీ.శ్రవంతి(982), ఏ.దీపిక (981), జీ.కీర్తి(981), ఆర్.పద్మ (981), ఈ.రిషిత(980) మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో వీ.కౌశిక్ (466), జీవీఏ తేజస్వి (464), వై.పార్థసారథి(464), జే.హేమంత్ సందీప్(464), కే.విష్ణువర్ధన్ (464), ఆర్.శ్రీకాంత్ (464), ఎం.అఖిలేష్ (464), ఎం.హర్ష వర్ధన్ (464), బీ.చాంద్‌బాష (463), ఆర్.చరణ్‌తేజ (463), రామ సిద్దార్థ (463), ధనుష్ కోటి (463), సీహెచ్.నిఖిల (463), ఎల్.వర్షిత (463), పీ.కంచన్ కుమార్ ( 463), సీహెచ్. అక్షిత (463), టీ.జాహ్నవి (463), కే.లక్ష్మీ భవాని (462), ఎం.కవిత (462), ఓ.భవ్య (462), కే.యశస్వి (462), సీహెచ్ఎల్ఎల్ పావని (461), పీ.నాగసీత (461), పీ.రేవతి (461), కే.షేక్ సుహాన (461), కే.ధరణి (460), కే.భార్గవి (460), యూ.శ్రీజ (460), పీ.లక్ష్మి అఖిల్ (460), ఎస్కే.రిజ్వానా(460), ఎస్వీఎస్ భ్రమరి (460), టీ.చైతన్య సాయి, వీ. విద్యాకళ (460), ఎంజీ అశ్వితారెడ్డి (460) మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల్లో 460కు పైగా మార్కులు 65 మంది సాధించారని పేర్కొన్నారు. రెండో సంవత్సరం విద్యార్థుల్లో 980కి పైగా మార్కులు 42 మంది సాధించారని తెలియజేసారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వడ్లమూడి, గుంటూరు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రాగునీరు కోసం మంచినీటి చెరువులను నింపండి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలోని త్రాగునీటి చెరువులను నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కాలువకు విడుదల చేసిన నీటి ద్వారా నూరు శాతం నింపుకునేలా ఇరిగేషన్, ఆర్ డబ్లుఎస్, పంచాయితీ రాజ్ , రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో నిరంతర పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ఆర్ డబ్లు ఎస్ ఎస్ఈ సురేష్ తో కలసి నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కాలువకు విడుదల చేసిన నీటి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని త్రాగునీటి చెరు వులు నింపటంపై ఇరిగేషన్, ఆర్ డబ్లు ఎస్, మున్సిపల్ ఇంజనీర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాగర్జున సాగర్ కుడి కాలువ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కాలువకు త్రాగునీటి అవసరాల కోసం ఏప్రిల్ 17వ తేది వరకు మాత్రమే నీటిని విడుదల చేయటం జరుగుతుందని, ఇరిగేషన్, ఆర్ డబ్లు ఎస్ శాఖలు రూపొందించి షెడ్యూల్ ప్రకారం ఖచ్చితంగా త్రాగునీటి చెరువులు నూరు శాతం నింపుకునేలా మండల, గ్రామస్థాయిలోని అధికారులు పర్యవేక్షించాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయితీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి, లస్కర్, మండలస్థాయిలో ఆర్ డబ్లు ఎస్ ఇంజనీర్లు, తహశీల్దారు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో త్రాగునీటి చెరువులు నింపే ప్రక్రియను నిరంతరం పరిశీలించాలన్నారు. కాలువలకు విడుదల చేసిన నీటిని పంటలు, ఇతర అవసరాలకు మళ్ళించకుండా ఇరిగేషన్ ఇంజనీర్లు, మండల, గ్రామస్థాయి అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కెనాల్ నీటి సరఫరాను డ్రోన్ కెమేరాల ద్వారా తరుచు పరిశీలించాలన్నారు. త్రాగునీటి చెరువులు నింపటంతో పాటు ఇతర మంచినీటి పథకాలు సక్రమంగా పనిచేసేలా నిరతరం పర్యవేక్షించాలన్నారు. వేసవి కాలంలో అనివార్య పరిస్థితులలో త్రాగునీటి ఎద్దడి ఉత్పనమయ్యే పరిస్థితులు ఉంటే వారం ముందుగానే గ్రామ, మండల స్థాయి అధికారులు సంబంధిత శాఖల అధికారులకు తెలియచేయాలన్నారు. మంచినీటి పథకాలకు ఆకస్మాత్తుగా వచ్చే రిపేర్లును తక్షణమే మరమ్మత్తులు చేసేలా అవసరమైన సిబ్బందిని, పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నిర్దేశిత సమయంలో జిల్లాలోని త్రాగునీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.

# జైత్ర యాత్రలా... బస్సు యాత్ర



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : ఊరు ఊరంతా మూకుమ్మడిగా సత్తెనపల్లి రోడ్డుపైకి చేరిందా, చుట్టుపక్కల గ్రామాలన్నీ ఒక్కసారిగా తరలివచ్చాయా అన్నట్లుగా పట్టణంలో జన జాతర కనిపించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర అప్రతిహతంగా సాగుతోంది. ప్రతి ప్రాంతంలోని జన సునామిని తలపిస్తోంది. ధూళిపాళ్ళ బసప్రాంతం నుంచి శుక్రవారం ప్రత్యేక వాహనంలో జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ,నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ లు బస్సు పై ఉన్నారు. ధూళిపాళ్ళ, యన్నాదేవి, కంకణాలపల్లి, చెక్ పోస్ట్ ,గజ్జల వైద్యశాల, కంట పూడి మార్గంలో రోడ్ షో సాగింది పట్టణం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 30 వేల మంది పైచిలుకు జనాభా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదిం చేందుకు తరలివచ్చారు. పట్టణ ప్రారంభంలోని చెక్ పోస్ట్ వద్ద రెండువైపుల 12 క్రేన్ల తో, పట్టణ శివారులో గజ్జల వైద్యశాల వద్ద మరో 12 క్రేన్లతో మొత్తం 24 క్రేన్ల తో ఏర్పాటు చేసిన భారీ గజమాలలు ఈ పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండుటెండను లెక్క చేయకుండా స్కూలు విద్యార్థుల దగ్గర నుంచి అవ్వాతాతల వరకు పోటీపడి సీఎం జగన్కు సంఘీభావం తెలుపుతున్నారు. బిడ్డలను చంకనేసుకుని సీఎం జగన్ను చూసేందుకు బస్సు వెంట యువతీ యువకులతో పోటీపడుతూ మహిళలు పరుగులు తీస్తున్న దృశ్యాలు అడుగడుగునా కన్పిస్తున్నాయి. స్కూలు విద్యార్థులైతే సీఎం జగన్ ను చూసేందుకు తల్లితండ్రులతోపాటు వస్తున్నారు. సీఎం జగన్ను చూడగానే 'అదుగో జగన్ మామయ్య' అంటూ చూపుతున్నారు. సీఎం వైఎస్ జగన్ ను దగ్గర నుంచి చూసేందుకు.. మాట కలిపేందుకు.. వీలైతే సెల్ఫీ దిగేందుకు జనం పోటీ పడుతున్నారు. యువత, మహిళలు, రైతులు, వృద్దులు ఇలా అన్ని వర్గాల వారితో సీఎం మేమకమవుతున్నారు. బస్సు యాత్ర జైత్రయాత్రలా సాగుతోంది. ధూళిపాళ్ల వద్ద దాచేపల్లి శ్రీనగర్ కు చెందిన గంటల వెంకటేశ్వర్లు కుమారుడు చరణ్ పుట్టుకతోనే మెదడు వ్యాధితో బాధపడుతుండగా ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చారు.రోడ్డు పక్కన ఉన్నవారిని గమనించిన ముఖ్యమంత్రి వారితో మాట్లాడారు. 12 సంవత్సరాల బాలుడి ఆరోగ్య వివరాలు తెలుసుకొని పూర్తి వైద్యం చేయిస్తానని మాట ఇచ్చారు. దారిలో వృద్ధురాలతో మాట్లాడి ఆప్యాయంగా అక్కున చేర్చుకున్నారు. పట్టణ శివారులోని మురళి నగర్ లో స్థానికులు గత 20 ఏళ్లుగా మంచి నీరు ఇతర వనరులు, వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని మాకు న్యాయం చేయమని ముఖ్యమంత్రి వేడుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, వచ్చాక అంబటి అన్న ఆధ్వర్యంలో తప్పకుండా మీకు న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. నియోజవర్గంలో నాయకులందరూ ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు విశేషంగా కృషి చేశారు. ప్రజానీకానికి సరిపడా భోజనం మంచినీరు ఇతర వసతులను రాష్ట్ర మంత్రి అంబటి ఏర్పాటు చేయించారు. రోడ్ షో ప్రత్యేక వాహనంపై మాజీ శాసనసభ్యులు వెంకటేశ్వర రెడ్డి ,పల్నాడు జిల్లా వైద్య విభాగం కన్వీనర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి ,పూర్వ గ్రంథాలయాల చైర్మన్ చిట్ట విజయభాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో తోట మిత్ర విందప్రతిభ



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంగళగిరి విద్యార్థిని, విద్యార్థులు మెరుగైన ప్రతిభను సాధించారు. మంగళగిరి నగరంలోని గోపాల కృష్ణ ధియేటర్ వద్ద సీతారామాంజనేయ పేటలో నివాసం ఉండే తోట మిత్ర వింద అనే విద్యార్థినిఅనే విద్యార్థిని.470 మార్కులకు గాను 463 మార్కులు సాధించింది. మిత్ర వింద విజయవాడ లోని శ్రీ వశిష్ట కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమె ప్రతిభను గుర్తించిన పి ఈ పి ఎల్ ఎస్టేట్స్ అధినేత పితాళ్ళ మస్తాన్ రావు తన కార్యాలయానికి విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి కేక్ కట్ చేసి సత్కరించారు. విద్యలో ఇలాగే రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థినికి సూచించారు. మిత్రవింద తండ్రి తోట నాని తదితరులు పాల్గొన్నారు.

# ఐపిడి కాలనీ ఈద్గాలో ఘనంగా రంజాన్ వేడుకలు



గుంటూరు,మేజర్ న్యూస్ : స్థానిక ఐపీడీ కాలనీ ఈద్గా లో ఈద్గా అధ్యక్షులు మీరు అబ్బాస్ అలీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు జరిగాయి.అనంతరం మీర్ అబ్బాస్ అలీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్బాస్ అలీ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అందరి సహకారం తో రంజాన్ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈద్గా గౌరవ అధ్యక్షులు బికారి,మునీర్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో అవమానాలు భరించలేకే టీడీపీలో చేరా..!



మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ : వైసీపీలో అవమానాలు భరించలేక తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు తెలిపారు. శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి నుంచీ వైసీపీ కోసం అంకిత భావంతో పనిచేశానని కానీ అక్కడ అవమానాలు భరించలేక తన పదవికి రాజీనామా చేసి లోకేష్ సమక్షంలో టీడీపీలో చేశానన్నారు. పార్టీ కోసం ఎంతో కష్టపడితే వైసీపీ అధిష్ఠానం తన ఆత్మాభిమానం దెబ్బతీసేలా వ్యవహరించిందన్నారు. మా సమస్యలను జగన్ రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. జగన్ గెలవాలని ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకోని 2 వేల కి.మీ మేర పాదయాత్ర చేసిన మనిషిగా గుర్తింపు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి రాజధాని కోసం టీడీపీలో చేరి మంచి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాన్ని నిర్మిస్తే దానిని నిర్వీర్యం చేయడానికి జగన్ కుట్రలు చేశారన్నారు. మనిషికి గుండె ఎంత అవసరమో రాష్ట్రానికి కూడా రాజధాని అంతే అవసరమని పేర్కొన్నారు. పార్టీలో దళితులకు విలువ లేదని చాలా చులకనగా చూస్తున్నారని మండిపడ్డారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన అనంత బాబును సస్పెండ్ చేయకుండా అతన్ని కాపాడుతున్నారన్నారు. నారా లోకేష్ గెలుపు కోసం మనస్ఫూర్తిగా పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు నాగయ్య మాదిగ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో మణికంఠ ప్రతిభ



పెదనందిపాడు మేజర్ న్యూస్ : శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో యామర్రు విద్యార్థి, పూసులూరి మణికంఠ మెరుగైన ప్రతిభను సాధించారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలోని యామర్రు గ్రామంలో నివాసం ఉండే మణికంఠ అనే విద్యార్థి.470 మార్కులకు గాను 456 మార్కులు సాధించాడు. గుంటూరులోని యస్ ఆర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు . విద్యార్థి ప్రతిభను గుర్తించిన యామర్రు గ్రామస్థులు విద్యార్థిని ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి సత్కరి ంచారు. మణికంఠ ఇలాగే రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థి నికి సూచించారు. మణికంఠ తండ్రి పూసులూరి శ్రీనివాసరావు, శంకర్ రూరల్ ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రసిడెంట్ సి ఎచ్ గురునాద్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ రిజ్వానా ఆధ్వర్యంలో తాడికొండలో తెదేపా ప్రచారం



గుంటూరు, మేజర్ న్యూస్ : తాడికొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని ఆధ్వర్యంలో తాడికొండ ఎక్స్ ఎం పి పి షేక్ రిజ్వాన శుక్రవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేశారు. రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం మైనార్టీల మీద చేసిన దాడులను వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటేయమని ప్రతి ఒక్కరిని కోరటం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ వజీర్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ ఫర్వేజ్ షేక్ బాషా, తాడికొండ యువనేత బండ్లమూడి లింగయ్య చౌదరి తో పాటు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ముస్లిం మహిళలు ముస్లిం యువత పాల్గొన్నారు.

## గ్రామీణ రైతు బిడ్డల విద్యాభివృద్ధే లక్ష్యంగా మాగులూరి ఫౌండేషన్ సేవలు




పెద్దకూరపాడు మేజర్ న్యూస్: సామాజికంగా, రాజకీయంగా నష్టపోయిన కుటుంబాల విద్యాభివృద్ధి వారి బిడ్డల తలరాతని మారుస్తుందని మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భాను ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెద్దకూరపాడు గ్రామానికి చెందిన అంద్ర బ్రహ్మయ్య కుమార్తె దివ్యకు మాగులూరి ఫౌండేషన్ ద్వారా మెరిట్ స్కాలర్షి ప్ కింద 12,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బ్రహ్మయ్యకు ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ అందిస్తున్న ఉపకార వేతనాలు మాలాంటి పేద రైతు బిడ్డల చదువుకు చేయూత అని తెలిపారు. కొండవీటి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి, స్థిరపడి గ్రామాలకు ఇతోధికంగా అధివృద్ధికి ముందుకు రావాలని అన్నారు.సమర్ధ నాయకుడు పాలనలో మాత్రమే రాష్ట్ర, విద్యార్థుల భవిత ఉజ్జ్వలంగా ఉంటుందని చెప్పారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యా, వైద్య, గ్రామీణ రైతు, మహిళా రంగాల్లో ఎన్నో సంవత్సరాలుగా వందల కార్యక్రమాలకు పైగా సాగుతున్న ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఎన్నారై లంతా మాతృభూమి ప్రగతికి భాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాద్, మన్యం నాగేశ్వరరావు, వాసు మాస్టారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో సెయింట్ ఆన్స్ విద్యార్థినులు విజయ కేతనం



గుంటూరు, మేజర్ న్యూస్ : శుక్రవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థినిలు విజయకేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రిన్సిపాల్ సిస్టర్ కులందైట్రిజా మాట్లాడుతూ ప్రథమ సంవత్సరములు 95% ఉత్తీర్ణత సాధించారు అని ద్వితీయ సంవత్సరంలో 97% ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బైపిసి 983 మార్కులతో ఎం స్వప్న, 962 మార్కులతో డి వరలక్ష్మి, 961 మార్కులతో మౌనిక, 972 మార్కులతో ఎస్ కే సమీరా, 967 మార్కులతో భవ్యశ్రీ, 945 మార్కులతో సాయి సుప్రీయ ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. సీసీలు 960 మార్కులతో హరివల్లిక ఉత్తీర్ణత సాధించాలని ఇయర్ మొదటి సంవత్సరం ఎంపీసీ 458 మార్కులతో వి. చాతుర్య, 457 మార్కులతో డి రమ్య, 456 మార్కులకు డి లావణ్య, బైపీసీలో 403 మార్కులతో జాయిస్ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రణాళిక బద్ధమైన విద్యా బోధనతో పాటు ప్రత్యేక శిక్షణ ద్వారా ఇటువంటి ఉత్తీర్ణత సాధించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలను కళాశాల సిబ్బంది అధ్యాపకుల అధ్యాపకేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



నూజెండ్ల మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని నూజండ్ల మండలం కంభంపాడు గ్రామం నందు ప్రమాదశాత్తు మంటలు ఎగసిపడి సుమారు 20 ఎకరాల పంట నష్టం జరగ్గా, విషయం తెలుసు కున్న స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనా యుడు ప్రమాద స్థలాన్ని పరిశీలించి, బాధితులైన తోట హనుమయ్య, తోట నాగాంజనేయులు, గుత్తి చెలమయ్య, అడపాల హనుమంతరావు, సంకుల శ్రీను, కె. గోపి, బి. చెంచమ్మ, శ్రీను బాబు గార్లను వారు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అగ్నిప్రమాదం లో దగ్ధమైన సుమారు 20 ఎకరాలు అగ్నికి ఆహుతి అయ్యాయి, సుమారు 20 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారని అన్నారు. బాధిత కుటుం బాలకు ప్రభుత్వం ఆదుకుంటుందని వారికి ప్రభుత్వం తరపున తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల ప్రభంజనం




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ ప్రభంజనం సృష్టించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మాచర్ల పట్టణ నియోజకవర్గ చరిత్రలో రెండు దశాబ్దాలకు పైగా మునుపెన్నడూ లేని విధంగా 986 మార్కు లతో స్టేట్ ర్యాంకు తో డి వైష్ణవి నూతన చరిత్ర లిఖించింది. అలాగే బైసీపీలో బృంగా సంతోష్వర్మ 955 మార్కులు, సీఈసీలో ఎస్కె సమీర్బాషా 904 మార్కులతో పట్టణలో టౌన్ ఫస్ట్ గా నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సర ఫలితాల్లోనూ కృష్ణవేణి విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎంపీసీలో షేక్ షాహీనా 460 మార్కులతో, షేక్ సమీర్ 459 మార్కులతో బైపీసీలో యజ్జల సౌమ్య 417 మార్కులతో, సీఈసీలో షేక్ నాగుల్మేరా 451 మార్కులతో, షేక్ మెహతాజ్ 450 మార్కులతో టౌన్ ఫస్ట్ గా నిలిచారు. మెరుగైన ఉత్తీర్ణత సాధించి మరోమారు కళాశాల తన సత్తాను చాటింది. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యా ర్థులను శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపాల్ వై వెంకట్రామయ్య, డైరెక్టర్లు మరియు అధ్యాపక, అధ్యాపకేతరులు అభినందించారు.

# ముందస్తు పన్ను చెల్లింపుకి విస్తృత స్పందన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పన్ను చెల్లింపుదార్లకు వీలుగా అదనపు కౌంటర్లు, హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు cdma.ap.gov.in ద్వారా ఆన్ లైన్లో కూడా పన్ను చెల్లించ వచ్చు గుంటూరు నగర కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం తెలిపారు. రెండో శనివారం, ఆదివారాల్లో కూడా క్యాష్ కౌంటర్లు పనిచేస్తాయని వెల్లడించారు. వడ్డీ రాయితీ ఏప్రిల్ నెలాఖరు వరకే. ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) సంబందించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించే వారికి మొత్తం పన్ను పై కల్పించిన 5 శాతం రాయితీకి నగర ప్రజల నుండి విస్తృత స్పందన లభిస్తుందని, పన్ను చెల్లింపుదార్లకు వీలుగా సెలవు రోజుల్లోను క్యాష్ కౌంటర్లు పని చేసేలా తగిన ఏర్పాట్లు చేశామని నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఏడాది ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని మొత్తంగా చెల్లిస్తే పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు. నగరంలోని పన్నుచెల్లింపుదార్లు రాయితీని విరివిగా వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. పన్ను చెల్లింపు సమాచారం కోసం ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని, పన్ను చెల్లింపుకు ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు రెండో శనివారం, ఆదివారం వంటి సెలవు రోజుల్లో కూడా పని చేసేలా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలలో అదనపు క్యాష్ కౌంటర్లను, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లో కూడా క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే cdma.ap.gov.in%ద్వారా ఆన్ లైన్లో కూడా పన్ను చెల్లించవచ్చని తెలిపారు.




## 22న "కన్నా" నామినేషన్ దాఖలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు అబ్బూరు మల్లిబాబు, దరువూరి నాగేశ్వరావులు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... 22వ తేదీ సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు "కన్నా" క్యాంప్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తారని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# న్యాయవాదులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన సీఎం "జగన్ రెడ్డి"

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన రెడ్డి తుంగలో తొక్కారని సత్తెనపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్.టి.ఆర్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అనుమోలు జయరాం మాట్లాడుతూ... సీఎం జగన్ రెడ్డి అన్ని రంగాల్లో వారికి ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కిన విధంగానే చివరికి న్యాయవాదులకు ఇచ్చిన హామీని సైతం తుంగలో తొక్కారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంకల్ప యాత్రలో అప్పటి ప్రతిపక్ష నేతగా న్యాయవాదుల సంక్షేమ నిధికి 100 కోట్ల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి, 5 సంవత్సరాల పూర్తి అవుతున్నా కేవలం 25కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చారని, న్యాయవాదులకు ఇచ్చిన మాటను తప్పారన్నారు. కరోనా వల్ల అనేక విధాలుగా ఇబ్బందులు పడిన న్యాయవాదులను ఆదుకోవలసిన ప్రభుత్వం ఆదుకోక పోగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. లీగల్ సెల్ నాయకులు కళ్ళం వీర భాస్కరరెడ్డి మాట్లాడుతూ... సామాన్య ప్రజలకు ఇబ్బంది కరమైన, న్యాయవాదుల పాత్రను తగ్గించే ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకొని వచ్చి న్యాయవాదులు నుంచి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు,పూదోట రాజు, గంగూరి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బి.యల్.ఓ లు నేటి సాయంత్రానికి క్లైయిములు ఎన్నికల సెల్లో అందజేయాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : సాయంత్రానికి తమ వద్ద ఉన్న క్లైయిమ్‌లను ఎలక్షన్ సెల్‌ల్లో అందించాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కె. రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక లాడ్జ్ సెంటర్ లోని ఏ.యల్ బి.ఈ.డి కళాశాలలో బిఎల్ఓలు, సూపర్వైజర్లు, సెక్టార్, అధికారులతో ఎన్నికల విధులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ %డ% ఆర్ఓ మాట్లాడుతూ, ఎన్నికల విధులు కేటాయించబడిన వారు విధుల్లో ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలన్నారు. సెక్టార్ అధికారులతో సమన్వయం చేసుకోకుండా, ఫోన్ కాల్స్ కి రెస్పాండ్ అవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే బి.యల్.ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎన్నికల విభాగ సూపరిండెంట్ ను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫారం-6 క్లైమ్స్ ను ఎట్టి పరిస్థితుల్లో శనివారం సాయంత్రానికి సబ్మిట్ చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు (ర్యాంపులు, బాత్ రూమ్ లు, కరెంట్, త్రాగు నీరు, రూఫ్ లు, ఫ్లోరింగ్, కుర్చీలు, బల్లలు) ఏర్పాటు చేయాలని, సదుపాయాల కల్పనలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సెక్టార్ అధికా రుల ద్వారా ఇంజినీరింగ్ అధికారులకు తెలియచే యాలన్నారు. ఎన్నికలు జరిగే సమయంలో బి.యల్.ఓ లు ఎన్నికల కేంద్రం వద్దనే, ఎన్నికల విధుల గుర్తింపు కార్డుతో ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని, ఎవరైనా విధుల యందు నిర్లక్ష్యం వహించినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బిఎల్ఓలు తమ పరిధిలోని ఓటర్లందరూ ఓటింగ్ లో పాల్గొనేలా అవగాహన చేపట్టాలని, గత ఎన్నికల్లో పోలింగ్ శాతంకి మించి పోలింగ్ జరిగేలా భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏఆర్ఓలు సి.హెచ్ శ్రీనివాస్, నిరంజన్, ఎన్.శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మ, సెక్టార్, రూట్ అధికారులు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూములు సిద్ధం చేయాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తూర్పు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏసి కాలేజిలో ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ ల ను ఎన్నికల సంఘం నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన ఏసి కాలేజిలో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్ ఏసి కాలేజిలో జరుగుతుందని, కాలేజిలో ఈవిఎంలు భద్రపరచడానికి స్ట్రాంగ్ రూమ్ లను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలేజి మెయిన్ గేటు నుండి స్ట్రాంగ్ రూమ్, పరిసరాలు, ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాల సెంట్రల్ మోనిటరింగ్ విభాగం అబ్జర్వర్ రూమ్ లో ఉండాలని, సిసి కెమెరాల రికార్డ్ ను ప్రత్యేకంగా హార్డ్ డిస్క్ లో ఏరోజుకి ఆరోజు స్టోర్ చేయాలని, రికార్డింగ్ లో ఏవిధమైన విద్యుత్, సాంకేతిక లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఏఈ భాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాలను పరిశీలించి, వర్షం వస్తే నీరు లోపలకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఏఈకి, రూమ్ లో ప్రతి ఈవిఎంకు తగిన మార్కింగ్ ఇవ్వాలని సర్వేయర్ ని ఆదేశించారు. పర్యటనలో ఏఆర్ఓలు సునీల్, ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ మధుసూధన్, ఈఈలు సుందరరామిరెడ్డి, శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో పొన్నూరు వివేక ప్రభంజనం



పొన్నూరు మేజర్ న్యూస్ : ఏపీ జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ ఫలితాలలో పొన్నూరు- వివేక జూనియర్ కాలేజి తన ప్రత్యేకతను చాటుకుంటూ రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించింది. 990 మార్కులతో కొప్పాక శ్రీ హాసిని - రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకు సాధించి, పొన్నూరు ప్రతిభను రాష్ట్ర స్థాయిలో ద్విగుణీకృతం చేసింది. సీనియర్ ఇంటర్ లో మొత్తం 213 మంది హాజరవగా, 54 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా మార్కులు సాధించటం విశేషం .ఇందులో 980 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది. కొల్లిపర శ్రీవైష్ణవి 988 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్ లో మొత్తం 203 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 51 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించటంవిశేషం. 450 పైగా సాధించిన విద్యార్థులు 15 మంది కాగా అందులో పఠాన్ కబీర్ ఖాన్ 464 ,జి. దుర్గా ప్రసాద్ 464 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే ర్యాంకులు సాధించారు.విజయాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ యు. సుకుమార్ బాబు, ప్రిన్సిపాల్ భవానీప్రసాద్, డీన్- బోసు అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంది అభినం దించారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ చిన్నారుల అకుంఠిత శ్రమ ఉపాధ్యాయుల ఉత్తమ బోధన కారణంగా మంచి ఫలితాలు సాధించడంలో కళాశాలకు పొన్నూరు పట్టణానికి తలమానికంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పోలీస్ కావాత్



మాచవరం , మేజర్ న్యూస్ : మాచవరం మండలం గంగి రెడ్డిపాలెం పిన్నెల్లి మాచవరం గ్రామాల్లో ఎస్ఐ అమిరుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు ఎన్నికల నేపథ్యంలో భాగంగా అన్ని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగేలా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని ఓటర్లకు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీసుల సహకారం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక వాహనం పోలీస్ సైరన్తో సిఆర్పిఎఫ్ బరగాలతో పోలీసు కవాత్ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలకు వివిధ సూచనలు సలహాలు అందజేశారు ఎన్నికల సమయంలో అక్రమ మద్యం డబ్బు మత్తు పదార్థాలు లాంటివి నిల్వ ఉంచిన అక్రమంగా తరలించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అమీరుద్దీన్ హెచ్చరించారు ఆయా గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ పూర్తి



నరసరావుపేట మేజర్ న్యూస్ : మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్సైట్లో పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి లోతేటి శివశంకర్ అన్నారు. శుక్రవారం ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈ.యమ్.ఎస్ 2.ఓ నిర్దేశిత వెబ్సైట్లో మొదటి విడత ఇవిఎం రెండమనైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పకడ్బందీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఏప్రిల్ 12వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ను చేపట్టామన్నారు. ముందుగా పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టామని, అనంతరం జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎం, వివిప్యాట్స్ యంత్రాలను పంపిస్తామన్నారు. ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఈవీఎంలు, వివిప్యాట్స్ ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ ఈవిఎంల నోడల్ అధికారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే ప్రతిపక్షాల ఫోన్లు ట్యాపింగ్ - మన్నవ మోహనకృష్ణ విమర్శ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో ప్రతిపక్ష నేతల ఫోన్లను వైసీపీ ప్రభుత్వం ట్యాపింగ్, హ్యాకింగ్‌కి చేస్తుందనే విషయం మరోసారి బహిర్గతమైందని, ఇదే విషయమే తాము ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం మాత్రం శూన్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్, హ్యాకింగ్‌కు గురికాకుండా చూసుకోవాలని ప్రముఖ ఆపిల్ సంస్థ అలెర్ట్ నోటిఫికేషన్ పంపించిందంటే రాష్ట్రంలో ఏవిధమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ హ్యాకింగ్, ట్యాపింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఆపిల్ సంస్థ సెక్యూరిటీ అలెర్ట్ పంపిందని, ఇలాంటి సందేశాలే లోకేష్‌కి 2024 మార్చిలో సైతం వచ్చాయని తెలిపారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేయిస్తున్నారని, తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపిస్తూ అధికార పార్టీ కుట్రలకు పాల్పడుతోందని మన్నవ ఆరోపించారు. జగన్ పాలనలో ఐపీఎస్‌లు, ఐపీస్‌లు పాలకపక్షం అడుగులకు మడుగులొత్తుతున్నారని, ముఖ్యమంత్రి మెప్పుకోసం ఐపీఎస్‌లు, ఐపీస్‌లు చవకబారుగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. గుర్తుతెలియని ఏజెన్సీల ద్వారా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో లోకేష్ ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు ఐ ఫోన్ సంస్థ నుంచి లోకేష్‌కు ఈ మెయిల్ రావడంపై ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది? అని ప్రశ్నించారు. రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజాసేవలో ఉండవలసిన అధికారులు పాలకుల సేవలో తరించడం దారుణమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి, జవర్‌హరెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిలు వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో అధికారపార్టీకి అనుగుణంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని... ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపించి దోషుల్ని శిక్షించాలని మన్నవ మోహనకృష్ణ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.

# ఆర్ఎంపీల సేవలు వెలకట్టలేనివి : బ్రహ్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపి, పిఎంపిలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో ఆర్ఎంపి, పిఎంపిల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గతంలో ఆర్ఎంపీలకు నూతన వైద్య విధానాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే వారని వాటిని ప్రస్తుతం అమలు చేయకపోవడం లేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నూతన వైద్య విధానాలపై ఆర్ఎంపీలకు శిక్షణ కార్యక్రమాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని చెప్పారు. నియోజకవర్గ కేంద్రంలో ఆర్ఎంపి, పిఎంపీల అసోసియేషన్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో నివాసం ఉంటూ 24 గంటలు ప్రజలకు నామమాత్రపు రుసుముతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎనుముల కేశవరెడ్డి, మద్దిగాపు చిన్న వెంకటరామిరెడ్డి, జనసేన నాయకులు నక్షత్రపు ప్రసాద్, ఆర్ఎంపీలు శివ, సిద్దేశ్వర చారి, గోవిందు శ్రీనివాస రాజు, రాము, వెంకటేశ్వర్లు, నాగూర్ భాష తదితర ఆర్ఎంపీలు పీఎంపీలు పాల్గొన్నారు.

# బాధ్యతలకు ఫోన్ అందజేస్తున్న ఎస్సై కె.వి నారాయణరెడ్డి



రెంటచింతల మేజర్ న్యూస్ : పలు సందర్భాల్లో ఫోన్ లు పోయాయి అని రెంటచింతల పోలీస్ స్టేషన్ లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా శుక్రవారం రెండు మొబైల్ ఫోన్ లను ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు రెంటచింతల ఎస్.ఐ నారాయణరెడ్డి తెలిపారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సులభంగా గుర్తించవచ్చునని ఆయన తెలిపారు. సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేయడంలో కీలకపాత్ర పోషించిన ఎస్ఐ ఎస్.వి నారాయణరెడ్డి కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఎవరైనా తమ ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని ఎస్ ఐ నారాయణరెడ్డి సూచించారు.

# ఇంజనీరింగ్ వసతి గృహాలలో ఆర్వో ప్లాంట్లు ప్రారంభం



మంగళగిరి,మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ బాలుర వసతి గృహాలలో ఫుల్లీ ఆటోమేటిక్ ఆర్. వో. ప్లాంట్లను శుక్రవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ ప్రారంభించారు. అలాగే సివిల్ అండ్ మెకానికల్ భవనంలో మరొకటి ఏర్పాటు చేశారు.పరిశోధకుల వసతి గృహం వద్ద ఉన్న సెడ్మెన్ టేషన్ ను రీమోడల్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ఇంజనీర్ డి ఏ కుమార్ రాజా,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు,ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రా రెడ్డి ప్రచారం



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక ఆనందపేటలో మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యరమల రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజవర్గంలో నేరచరిత్ర కలిగిన ఇద్దరు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ ప్రకటించిన 9 కాంగ్రెస్ గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు, ఉచిత విద్య కేజీ టు పీజీ, రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర, వృద్ధులకు, 4000 పెన్షన్ వికలాంగులకు 6000, రైతు రుణ మాఫీ రెండు లక్షలు, ఇల్లు లేని వారికి ఐదు లక్షలు తో ఇల్లు కట్టిస్తామన్నారు, ఉపాధి హామీ కూలీలు కనీస వేతనం 400 చేస్తామన్నారు, మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు రాష్ట్రం ద్వారా 2.25 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేస్తామ న్నారు, మహిళ మహాలక్ష్మి అది ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళలకు ప్రతి నెల 8,333 సంవత్సరానికి లక్ష రూపాయలు, ప్రత్యేక హోదా 10 సంవత్సరాల గ్యారెంటీ పథకాలతో ప్రజల్లోకి తీసుకెళ్తారు, ప్రతి ఒక్కరూ తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కకార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక ప్రజాస్వామ్య దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్



మంగళగిరి,మేజర్ న్యూస్: భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక ప్రజాస్వామ్యానికి దిక్సూచిగా నిలుస్తారని హర్యానా రాష్ట్ర అదనపు చీఫ్ సెక్రటరీ డాక్టర్ ఉండ్రు రాజశేఖర్ అన్నారు. ఆయనను అనుసరిస్తే సమస్త జ్ఞానం పెంపొందించుకున్నట్లే అని అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని డాక్టర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ వేడుకలకు ముందుగా అంబేద్కర్ కాంస్య విగ్రహానికి నివాళులర్పించిన అధికారులు ప్రత్యేక సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ వుండ్రు రాజశేఖర్ కీలకోపన్యాసం చేశారు.ఆయన మాట్లాడుతూ ప్రపంచ విజ్ఞాన భాండాగారంగా అంబేద్కర్ నిలుస్తారన్నారు. 1919 నుంచి ఆయన అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు.దళితులకు, బడుగులకు,ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు కావాలని నినదించిన గొప్ప ప్రజాస్వామ్యవాదిగా నిలిచారని పేర్కొన్నారు. భారతదేశం నుండి విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన తొలి వ్యక్తిగా అంబేద్కర్ నిలుస్తారని కొని ఆడారు. ఆయనను దక్షిణాది రాష్ట్రాల్లో ఆరాధించడం కంటే ఉత్తరాది రాష్ట్రాల్లో ఆయనను స్మరించటం ఎంతో ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలం ఆయన ఆలోచన విధానం ప్రపంచానికి మార్గదర్శకంగా ఉంటున్నాయన్నారు. ఆధునిక భారతదేశాన్ని నిర్మించడంలో రాజ్యాంగం ద్వారా సమసమాజ స్థాపనకు అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు.జ్ఞాన సముపార్జన ఎందులోనైనా రాణించేందుకు మూల స్తంభంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.సైమన్ కమిషన్, ఇతర కమిషన్ల ముందు దళితుల గొంతుకను వినిపించిన మహా నేతగా అంబేద్కర్ ఎదిగారని పేర్కొన్నారు. అంబేద్కర్ లోని ఆలోచన ధోరణి, కష్టపడే తత్వం, నాయకత్వ లక్షణాలు, సాధించాలనే తపన,నేటి తరం విద్యార్థులు అలవర్చుకుంటే జీవితంలో ఏ రంగంలోనైనా విజయాలు పొందుతారని సూచించారు.ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.మరొక గౌరవ అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర అధికారి గంధం చంద్రుడు మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరికి తెలిసింది.పేదరికంలో పుట్టి అంటరానితనాన్ని అనుభవించి సమాజంలో వివక్షకు లోనైనా వ్యక్తిగానే పరిగణించేవారని, అటువంటి స్థాయి నుంచి ప్రపంచ మేధావిగా ఎదిగిన వ్యక్తి గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉందన్నారు. ఆయనను అనుసరించిన ప్రతి ఒక్కరికి జ్ఞానం ఉన్నట్లే అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య%శ% తర్వాత అమెరికాలో ఓటు హక్కు కేవలం పురుషులకి తెల్లజాతీయులకే ఉండేదని ఎందరో పోరాటపటిమ అనంతరం అమెరికా రాజ్యాంగం ఏర్పడిన తర్వాత 190 ఏళ్లకు అందరికీ ఓటు హక్కు వచ్చిందన్నారు. అదే భారతదేశంలో ఎన్నికలు ప్రారంభమయ్యే నాటికి అంబేద్కర్ కృషి వల్ల ఆయనలోని ఆలోచన ధోరణి వల్ల మహిళలకు అన్ని వర్గాలకు ఓటు హక్కు వచ్చిందని పేర్కొన్నారు.రాజు తన రాజ్యంలో మాత్రమే గౌరవించబడతారని విద్యావంతుడు ప్రపంచవ్యాప్తంగా కీర్తి గడిస్తారని అంబేద్కర్‌ను చూస్తే అర్థమవుతుందన్నారు. చాలామంది నాయకులకు జ్ఞానం లేని అధికారం ఉంటుందని దానివల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు అన్నారు.విద్యార్థులు జ్ఞానాన్ని సముపార్జిన చేస్తే విజయాలు వస్తాయన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తమిళనాడులోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ ఎస్. ఆర్మ్ స్ట్రాంగ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ భావజాలం అవలంబించేవారు రోజు రోజుకు పెరుగుతున్నారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ప్రిన్స్ పాల్స్ ఆచార్యులు స్వరూపారాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, జాన్సన్, గంగాధర్ రావు,ప్రమీలారాణి,సి డి సి డీన్ ఆశ్వర్య కే. మధుబాబు,దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ వై.అశోక్ కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్, అధ్యాపకులు, కోఆర్డినేటర్లు, విభాగాధిపతులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీని ఓడిద్దాం అమరావతిని నిర్మిద్దాం



తుళ్లూరు మేజర్ న్యూస్ : వైసీపీని ఓడిద్దాం అమరావతి నిర్మిద్దాం అనే నినాదంతో అమరావతి ప్రాంతంలోని దళిత బహుజనులు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటపాలెం గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు దళితులను అమరావతి ప్రాంతం లోని అసైన్ రైతులను రైతు కూలీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడు అని జగన్ మోహన్ రెడ్డిని ఓడిద్దాం అమరావతిని నిర్మిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు అమరావతి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని దళిత బహుజన సంఘాలు నినాదించాయి ఈకార్యక్రమం లో దళిత బహుజన ఫ్రెండ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు దళిత మహిళ జేఏసీ కన్వీనర్ అంకం స్వర్ణకమల దళిత బహుజన జేఏసీ కన్వీనర్ చిలకా బసవయ్య దళిత జేఏసీ నాయకులు చేకుర్తి రవి బాబు జొన్నకూటి ఏడుకొండలు స్ఫూర్తి రవి శానం జకరయ్య మేండం నాగరాజు సంకూరు జ్ఞాన కుమార్ మట్టుపల్లి గిరీష్ బాబు సరిగల డేవిడ్ గోచిపాత డేవిడ్ బండి సారంగం మిరియాల పప్పుల కుమార్ పేరం అశోక్ బిరుదుగడ్డ నాగేశ్వరావు కొయ్యగూర మోహన్ రావు ఎడ్ల రాజు తురక నరేష్ మేడం రాజు అంకం నాగరాజు వెంగల్ దాస్ సురేష్ కొమర బత్తిన శేఖర్ బాబు చిలకా విజయ్ బెజ్జం శ్రీకాంత్ వల్లభనేని వేణు మిక్కిలి దేవరాజ్ దాసరి రాజేష్ మిక్కిలి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తా: బ్రహ్మారెడ్డి



మాచర్ల, మేజర్ న్యూస్: నెహ్రూ నగర ప్రాంతంలో ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. శుక్రవారం నెహ్రూ నగర్ ప్రాంతంలో బ్రహ్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కబరస్థాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. నెహ్రూ నగర్ ప్రాంతంలో ముస్లిం మైనార్టీలకు షాదీ ఖానా నిర్మిస్తానన్నారు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘ పెద్దలు దువా నిర్వహించారు. ముస్లిం సంఘ పెద్దలను ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో రంజాన్ తోఫా పేరుతో ప్రతి ఇంటికి పండుగ సరుకులు చంద్రబాబు ఇచ్చారని గుర్తు చేశారు. టిడిపి హయంలో ఇమామ్ లకు మౌజన్లకు గౌరవ వేతనం, దుల్హన్ పథకం, విదేశీ విద్య తోపాటు అనేక కార్యక్రమాలను ముస్లింలకు అందజేయడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే తిరిగి వాటిని కొనసాగిస్తామన్నారు. ముస్లిం మైనార్టీల హక్కుల రక్షణ కొరకు అండగా నిలబడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, మస్తాన్ వలి, మౌలాలి, సుభాని, ఖలీల్, బాబు ఖాన్, కాలేషా, వలి, కరిముల్లా, జబ్బార్, మదీన్, ఖాసీం, జనసేన నాయకులు నక్షత్రపు ప్రసాద్, బిజెపి మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరి వారి సేవలులో ఎనలేనివి : అమరావతి బహుజన ఐకాస బాలకోటయ్య



తుళ్లూరు మేజర్ న్యూస్ : అనంతవరం మాజీ సర్పంచ్ ఆలూరు వెంకట్రావు గ్రామానికి చేసిన సేవలు ఎనలేనివని, దళిత, బహుజన కులాలకు ఆయన ఆదర్శప్రాయులని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య అన్నారు. శుక్రవారం తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం లోని రాజధాని గ్రామమైన అనంతవరం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆలూరి వెంకట్రావు 11 వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలకోటయ్య మాట్లాడుతూ ఏళ్ళు గడిచినా ఆలూరి వారి వటవృక్షం వేదిక దగ్గర ఏటా ఆయన కుమారుడు ఆలూరి రఘునందనరావు సేవా కార్యక్రమాలు నిర్వహించడం కొనియాడదగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలకు అండగా ఉన్న ఆయన సేవలను గ్రామ ప్రజలు మరువలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరావు, బండ్ల సాంబయ్య, చుండ్రు రాంబాబు, బండ్ల సూరిబాబు, గుడిమెడ సుధాకర్, సానం జక్కరయ్య, అజ్మీరు కోటనాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# ఇంటర్ ఫలితాలలో పలనాడు, ప్రయతిభా జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి




మాచర్ల మేజర్ న్యూస్: శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మాచర్ల పట్టణంలోని పలనాడు జూనియర్ కాలేజ్, ప్రతిభా జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పల్నాడు జూనియర్ కళాశాలలోని విద్యార్థిని యం.భాను మతి 463,మార్కులతో పట్టణంలోని మొదటి స్థానంలో నిలిచింది. ఆర్.స్వాతి 458 మార్కులు, షేక్ రేష్మ 453, మార్కులు,ఆర్. సంజీవ్ నాయక్ 450 మార్కులు, మాచర్ల సురేష్ 450 మార్కులతో పాటుగా కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. ప్రతిభా కళాశాలకు సంబంధించిన మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ విద్యార్థిని సయ్యద్ నజియా పర్వీన్ 452 మార్కులు, యు.అనూష 440 మార్కులు సాధించగా మరో పదిమంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. జూనియర్ బైపీసీ గ్రూపు నందు పి.మోషే, జి.హారిక 396 మార్కులు,షేక్ వహీదా 385 మార్కులు,సీఈసీ గ్రూపు నందు జె. సంధ్యారాణి 419 మార్కులు, షేక్.బషీర్ 403 మార్కులు సాధించారు. అదేవిధంగా ద్వితీయ ఇంటర్ ఎంపీసీ గ్రూప్ ఫలితాలలో షేక్ అర్షియా సుల్తానా, ఎం.రామ్ చరణ్ తేజ్,కొత్త వెంకటేష్ 980 మార్కులు సాధించి పట్టణంలోని వరుసగా అత్యధిక మార్కులు సాధించిన కళాశాలగా పలనాడు జూనియర్ కాలేజ్ అగ్రస్థానంలో నిలిచింది.డి.తేజస్విని 977 మార్కులు, బి.పృథ్వి కార్తీక్ 974, ఆర్.వి.హర్షిత 973,టీ.లక్ష్మీ ప్రసన్న 971, మార్కులతో పాటుగా 18 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి తెలిపారు. అదేవిధంగా ప్రతిభ కళాశాలకు సంబంధించిన ద్వితీయ ఇంటర్ ఎంపీసీ గ్రూపు విద్యార్థి కే. వేణుగోపాలకృష్ణ 957,టి.పూజశ్రీ 950 మార్కులు, సీనియర్ బైపిసి గ్రూపు నందు ఆర్.షాలెం రాజు నాయక్ 801 మార్కులు, సిహెచ్ నీలిమ 795 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మర్రి వెంకటనారాయణ తెలిపారు. మొదటి మరియు ద్వితీయ ఇంటర్ ఫలితాలలో తమ కళాశాలకు సంబంధించిన విద్యార్థులు సుమారు 80 శాతం ఉత్తీర్ణత సాధించడంలో పట్టణంలోని మొదటి స్థానంలో తమ కళాశాలలు నిలిచాయని కళాశాల ప్రిన్సిపల్ నూతలపాటి శివ భాస్కర్,మర్రి వెంకటనారాయణలు తెలిపారు. అత్యధిక మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను కళాశాల సెక్రటరీ క రెస్పాండెంట్ పఠాన్ నాగూర్ వలి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలను అందుకొని ఉన్నతమైన శిఖరాలను చేరుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు షేక్ మస్తాన్ వలి, ఆంజనేయ శాస్త్రి, ఉపాధ్యాయులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారానికి ప్రజల నీరాజనం



పొన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 13 మరియు 15 వార్డులలో పర్యటిస్తూ తెలుగుదేశం-జనసేన-బిజెపి ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ 6 లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ మహిళలకు, యువతకు మరియు ప్రజలకు తెలియజేస్తూ, వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మరియు పొన్నూరు జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయులు బాబు వార్డులోని ప్రజలు 2 సంవత్సరాల నుండి పెన్షన్లు ఆపేసారని ఎందుకు అని అడిగితే మీకు సొంత ఇల్లు ఉందని ఆపేసామని చెప్తున్నారని, మున్సిపాలిటీ నీరు సరిగా రావడం లేదని మంచి నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నాము. మాకు త్వరగా మున్సిపాలిటీ కులాయిలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు.అయ్యా ,నాకు పెన్షన్ తీసేసారు ఎందుకని అడిగితే నీ పేరున సొంత ఇల్లు ఉందని పెన్షన్, రేషన్ కార్డు రెండు తీసేశారు. మీరు నాకు తిరిగి నా పెన్షన్, రేషన్ కార్డు నాకు ఇప్పించాలని కోరారు.నాకు రెండు సంవత్సరాల నుంచి వృద్ధాప్య పెన్షన్ ఆపేశారు ఎందుకు ఆపేసారని సచివాలయం వారినని అడిగితే మీకు కరెంటు బిల్లు ఎక్కువ వస్తుందని సాకుతో తీసేసారు. నాకు పెన్షన్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాను.సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవడానికి లోన్లు మంజూరు చేయాలని కోరారు. సైడ్ డ్రైన్లు సరిగా లేక మురుగు నీరు రోడ్డు మీదకి వస్తుందని, రోడ్డుమీద నడవడానికి మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని త్వరగా సైడ్ డ్రైన్లు ఏర్పాటు చేయాలని కోరారు.కొత్త రేషన్ కార్డులు ఎన్నిసార్లు అప్లై చేసినా రాలేదు. మాకు కొత్త రేషన్ కార్డులు ఇప్పించాలని కోరారు.ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారంలోకి రాగానే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని వార్డులోని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల మహిళలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మరియు 13 మరియు 15 వార్డుల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పిఎన్సీ కేఆర్ విద్యార్థుల విజయం



నరసరావుపేట మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో నరసరావుపేట పట్టణంలోని పి ఎం సి కె ఆర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు:నే కజియ-462 నవ స్వాతి -456 బాల శేఖర్-454 సుదీప్తి -450 వసంత భాయ్- 432 మార్కులతో టాపర్స్ గా నిలిచారు .. ద్వితీయ సంవత్సరం నందు త్రివేణి 946 అజ్మ సుల్తానా -931 భావన -918 వీర గోవిందు- 896 తనుజ- 889 మార్కులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రేమ్చంద్ ప్రేమ్ చంద్ జాయింట్ సెక్రటరీ పాలడుగు శ్రీనివాస ప్రసాద్ ట్రెజరీ శ్రీమతి అన్నపూర్ణమ్మ అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినం దించారు.

## సిద్ధం సభకు భారీగా తరలి వెళ్లిన వైకాపాన్ని కార్యకర్తలు




పొన్నూరు మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా ఏటుకూరు నందు శుక్రవారం జరిగిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేము సిద్ధం సభకు పొన్నూరు పట్టణ మరియు మండలం నుండి బస్సులలో భారీగా తరలి వెళ్లారు. ప్రతి గ్రామం నుండి రెండు మూడు బస్సులు ప్రతి వార్డు నుండి రెండు బస్సులు చొప్పున ప్రజలు సభకు వెళ్లడం జరిగింది. పొన్నూరు ప్రాంతం నుండి వేల సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లటంలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ బస్సులను ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో మేము సిద్ధం సభకు తరలి వెళ్లారు.

## వైఎస్ఆర్సిపిలో 40 కుటుంబాలు చేరిక



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల మండలం ద్వారకాపురి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వారు టిడిపిని వీడి శుక్రవారం వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన మెచ్చి పార్టీలో నూతన చేరికలు జరుగుతున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మండలంలో బాణావత్ వైష్ణవి



రెంటచింతల మేజర్ న్యూస్ : శుక్రవారం నాడు విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రెంటచింతల మండలంలో కస్తూర్బా విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజకుమారి తెలిపారు. బాణావత్ వైష్ణవి బైపిసి లో 926 మార్కులు సాధించినట్లు తెలిపారు. 21 మంది విద్యార్థిని లకు గాను 15 మంది బాలికలు ఉత్తీర్ణులైనారు. ప్రథమ సంవత్సరం 23 మంది కి గాను 18 మంది ఉత్తీర్ణులైనారు. మొదటి సంవత్సరం బైపిసి లో 393 మార్కులతో మొదటిస్థానంలో నిలిచింది ఆదర్శ పాఠశాల సి.ఈ.సి ద్వితీయ సంవత్సరం లో వి.మణికంఠ 670 మార్కులు సాధించాడు. మొదటి సంవత్సరం సి.ఈ.సి కె స్వప్న 264 మార్కులు సాధించారు.

## ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి జూనియర్ కాలేజీ విద్యార్థుల విజయం

నరసరావుపేట మేజర్ న్యూస్ : ఇంటర్ ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కాలేజి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మరియు ప్రిన్సిపల్ గూరి నాగేశ్వరరావు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎం.పి.సిలో దండె ప్రవల్లిక 985/1,000 మార్కులు , సీనియర్ ఇంటర్ బైపీసీలో చందనాల రాఘవ 925/1000 మార్కులు, సీనియర్ ఇంటర్ సీఈసీ లో రెకనారు మాధవి 819/1000 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కుంచాల రావణాంజలి 465/470 మార్కులు, జూనియర్ ఇంటర్ బైపీసీ లో వంకుపావతు సంతోష్ నాయక్ 431/440 మార్కులు, జూనియర్ ఇంటర్ సీఈసీ లో కంచర్ల చంద్రశేఖర్ 449/5000 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచారు. 92 శాతం పాస్ పర్సంటేజీగా కళాశాల నిలిచిందనీ కళాశాల యాజమాన్యం కాట్ల రామకోటేశ్వరరావు తెలిపారు. కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం క్రిష్ణారావు, పోటు అద్యుకరావు మరియు అధ్యాపకులు ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

# తెదేపాలో చేరిన సీనియర్ జర్నలిస్ట్ తూ మాటి శ్రీనివాస్

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ తూమాటి శ్రీనివాస్ శుక్రవారం గుంటూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెమ్మసాని తూమాటిని పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. తూ మాటి గతంలో వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసే విశేష అనుభవం గడించారు. గుంటూరు జిల్లా రాజకీయాల పట్ల ఆయనకు మంచి అవగాహన ఉంది. ఈ సందర్భంగా తూమాటి మాట్లాడుతూ మే నెలలో జరగనున్న



సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని చెప్పారు. పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా గుంటూరు తెదేపా పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయానికి సమిష్టిగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన తూమాటి శ్రీనివాస్ నీ అభినందించారు.

# వైసిపి కి హెనీ క్రిస్టినా దంపతులు రాజీనామా

తుళ్లూరు మేజర్ న్యూస్ : వైసిపి క్రియా శీలక సభ్యత్వానికి కత్తెర హెనీ క్రిస్టినా,సురేష్ కుమార్ దంపతులు రాజీనామా చేశారు. హెనీ క్రిస్టినా ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. క్రిస్టినా తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గా వైసిపి తరపున 2014 లో పోటీ చేశారు. ఆ ఎన్నికలలో తన ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ పై 7,564 ఓట్ల తేడాతో ఓడిపోయారు. వైసిపి 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక క్రిస్టినాకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్గా పదవికట్టబెట్టారు. ఆమె భర్త సురేష్ కుమార్ ను తాడికొండ నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్తగా వైసిపి నియమించింది. సమన్వయ కర్తగా ఉన్న తనకు తాడికొండ అసెంబ్లీ సీటు దక్కుతుందని సురేష్ కుమార్ ఆశించారు. కానీ వైసిపి ఆయనను తప్పించి ఆ స్థానంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి మేక తోటి సుచరితను నియమించింది. ఎమ్మెల్యే గా పోటీలో నిలిపింది. ఈ నేపథ్యంలో కత్తెర దంపతులు క్రిస్టినా, సురేష్ కుమార్ వైసిపి క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పేరుకే పదవి.. పెత్తందారులదే పై చేయి.. అడుగడుగునా ఆటంకాలు,అవరోధాలు,జిల్లా పరిషత్ అభివృద్ధికి నిధులు కేటాయించక పోవడం,వైసిపిలో విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం గా మెలుగుతుంటే మొండి చేయి చూపడం..తదితర కారణాల రీత్యా రాజీనామా వైసిపి క్రియా శీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు క్రిస్టినా దంపతులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హార్వెస్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైసిపి లో చేరిన క్రిస్టినా దంపతులు వైసిపిని వీడటం తాడికొండ నియోజక వర్గంలో చర్చనీయాంశంగా మారింది. వేమూరు ప్రజాబలం సభలో చంద్రబాబు సమక్షంలో . హెనీ క్రిస్టినా,సురేష్ కుమార్ టిడిపిలో చేరారు

# ఇంటర్మీడియట్ ఫలితాలలో గీతమ్స్ మహిళా కళాశాల విద్యార్థుల సంచలనం







వినుకొండ మేజర్ న్యూస్: శుక్రవారం విడుదలైన టువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో గీతమ్స్ మహిళ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో కంచర్ల కావ్య 1000 మార్కులకు గాను 974 మార్కులు సాధించగా జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం లో జి సుస్మిత 456 మార్కులు, టి. కుసుమాంజలి 453 మార్కులు సాధించటం జరిగిందని కళాశాల కస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 45 మంది గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలతో సాధించిన అసాధారణ ఫలితాలే అందుకు నిదర్శనం అన్నారు .ఈ విద్యా సంవత్సరం నుండి ఎంసెట్, జేఈఈ మెయిన్స్, నీట్ లలో అత్యుత్తమ ర్యాంకులే లక్ష్యంగా విద్యాబోధన ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల్ మరియు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం



వినుకొండ మేజర్ న్యూస్: శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు ఎస్.కె జబీన 1000 మార్కులకు గాను 989 మార్కులు ,రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు జె.కావ్య 1000 మార్కులకు గాను 988 మార్కులు , బైపీసీ విభాగంలో ఆర్. నవీన బ్లెస్సి 972, పి శ్రీవతి 971 , సిఇసి విభాగంలో టౌన్ ఫస్ట్ ఎం తిరుపతిరావు 953 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ జి. నరేంద్ర 470 మార్కులకు గాను 463 మార్కులు, రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు వి.ఎన్ వి ప్రజ్ఞ 470 మార్కులకు గాను 462 మార్కులు, బైపీసీ విభాగంలో టౌన్ ఫస్ట్ ర్యాంక్ బి. నాగ తేజశ్రీ 440 మార్కులకు గాను 429 మార్కులు, టౌన్ సెకండ్ ఎస్.కె ఎం కరిష్మా 419 మార్కులు సి.ఈ. సి విభాగంలో టౌన్ ఫస్ట్ ర్యాంక్ ఎస్ శ్రీలక్ష్మి 500 మార్కులకు గాను 475, కె.హారిక 500 మార్కు లకు గాను 473 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు బి. లింగారావు, బి. మల్లికార్జునరావు, కే. సాయికుమార్, ప్రిన్సిపల్ ఎం.వి. ఆంజనేయులు అభినందించారు.

# శాంతియుతంగా అంబేద్కర్ జయంతి

తుళ్లూరు మేజర్ న్యూస్ : శుక్రవారం బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పోలీసుల అనుమతితో శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సిఐ సుభాని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి బైక్ ర్యాలీలు,సభలు నిర్వహించరాదని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం పోలీసులు గ్రామాల్లో మైక్ ప్రచారం చేపట్టారు.